టి- మీడియా న్యూస్ ఏజెన్సీ & మీడియా కన్సల్టెన్సీ

GST IN - 36FDKPS 1308PZX

అన్ని పార్టీలు వారికి రాజకీయ ఉపన్యాస పాయింట్స్

- ప్రత్యేక (డిజిటల్, ప్రింట్) సంచికలు
- సోషల్ మీడియా సర్వీసెస్
- పత్రికలకు వార్తలు, స్టోరీలు
- అన్నిరకాల యాడ్స్ డిజైనింగ్

tmedia.net.in, epaper.tmedia.net.in, News Agency & Media Consultancy, Youtube Channel, Facebook, Instagram, Twitter

ప్రెస్‌మీట్ ఏర్పాటు, ప్రెస్‌నోట్లు తయారీ, ప్రత్యేక దిన పత్రిక డిజిటల్ ఎడిషన్‌లు కోసం

దేశంలో ఎక్కడి వారు అయిన సంప్రదించండి :

8919710365 కు కాల్ చేయండి



ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 60
సంచిక : 183
పేజీలు : 3

శనివారం, మార్చి 28, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


# వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



## కుటుంబసభ్యులతో కలిసి పాల్గొన్న సీఎం, డిప్యూటీ సీఎం దంపతులు

- ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ

**టీ మీడియా,మార్చి27, భద్రాచలం:**

భద్రాద్రి రాములోరి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. సీతా సమేత శ్రీరామచంద్రుడి కల్యాణాన్ని మిథిలా మైదానంలో అభిజిత్ లగ్నంలో అట్టహాసంగా నిర్వహించారు. సీతమ్మ తల్లిని శ్రీరాముడు మనువాడే అద్భుత ఘడియల కోసం ఏడాదిగా ఎదురుచూస్తున్న రామభక్తులు ఈ లోకకల్యాణాన్ని కనులారా తిలకించి తరించారు.సీతారాముల కల్యాణ వేడుకను తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివ చ్చారు. అర్చకుల వేదమంత్రాలు, భక్తుల హర్షధ్వానాల మధ్య అభిజిత్ లగ్నంలో మాంగళ్యధారణ కార్యక్రమం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి, గీత దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కుటుంబసభ్యులతో కలిసి స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు.





### రూ.351 కోట్లతో భూమిపూజ

ఈ కల్యాణ మహోత్సవంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు వాకిటి శ్రీహరి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీజీపీ శివధర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అంతకుముందు భద్రాచలం ఆలయ అభివృద్ధికి తొలి విడతలో రూ.351 కోట్లతో చేపట్టే పనులకు సీఎం రేవంత్? రెడ్డి భూమి పూజ చేశారు.

### ప్రతి ఘట్టం ఆధ్యాత్మిక సాగరమే

జగాలను ఏలిన జగదేకవీరుడికి జగన్మాత సీతమ్మకు అభిజిత్ లగ్నంలో జరిగిన కల్యాణ వేడుక కమనీయంగా సాగింది. ఈ వైభవాన్ని కనులారా తిలకించి లోకమంతా పులకించిపోయింది. భద్రాచలం దివ్యక్షేత్రంలో భక్త కోటిని నయనానందకరం చేసింది. ఉదయం 10.30 నుంచి 12.30 గంటల వరకు సాగిన కల్యాణ క్రతువులో ప్రతీ ఘట్టం ఆధ్యాత్మిక రస సాగరంలో ముంచెత్తింది. ప్రత్యేకంగా అలంకరించిన మిథిలా ప్రాంగణంలో తొలుత తిరు కల్యాణానికి సంకల్పం పలికి, సర్వ విఙ్ఞాన శాంతికి ఆరాధన చేపట్టారు.

### వేద మంత్రోచ్చారణలు

కల్యాణానికి ఉపయోగించే సామగ్రిని సంప్రోక్షణ చేసిన తర్వాత రక్షా బంధనం నిర్వహించి యోకర్తధారణ చేశారు. ఇరు వంశాల గోత్రాలు పఠించి స్వామివారి పాద ప్రక్షాళన చేసి మహాదానాలు సమర్పించారు. వేద మంత్రోచ్చారణలు మార్మోగుతుండగా అభిజిత్ లగ్నం సమీపించగానే జీలకర్ర బెల్లం మిశ్రమాన్ని సీతారాముల శిరస్సుపై ఉంచారు. ఈ సమయాన్ని శుభ ముహూర్తమని జగత్ కల్యాణ శుభ సన్నివేశంగా కీర్తిస్తారు. రాముడి దోసిట తలంబ్రాలు నీలపు రాసులవుతుంటే జానకి దోసిట తలంబ్రాలు కెంపులయ్యాయి.

### శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవం

తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి భద్రాచలం వచ్చిన భక్త జనానికి ఎలాంటి అసౌర్యం లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ప్రత్యేకంగా సెక్టార్లు ఏర్పాట్లు చేసి తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఎండ నుంచి ఉపశమనం కలిగేలా చలువ పందిళ్లు వేశారు. భక్తుల తాకిడి పెరుగుతుండటం, ప్రముఖుల రాక ఎక్కువ ఉండటంతో దాదాపు 2 వేల మంది పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టాల్లో చివరి ఘట్టమైన శ్రీరాముని పట్టాభిషేక మహోత్సవం శనివారం జరగనుంది.గోటి తలంబ్రాల అందజేత : ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి స్వామి వారి కల్యాణాన్ని కనులారా వీక్షించారు. కల్యాణం అనంతరం ప్రముఖులకు వేద పండితులు స్వామివారి గోటి తలంబ్రాలు అందజేశారు.

# పుష్కరాల నాటికి ఆలయ పనులు పూర్తి

- మంత్రి వర్యులు కొండా సురేఖ

**టి మీడియా,మార్చి27, భద్రాచలం:**




గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తెలిపారు. శుక్రవారం భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అనంతరం మంత్రివర్యులు కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూలి భద్రాచలంలోని శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి ప్రాముఖ్యత ఉందని, దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణాన్ని వీక్షిస్తారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడవ సంవత్సరం మంత్రిగా తాను ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో డిప్యూటీ సీఎం, స్థానిక మంత్రి వర్యుల సహకారంతో స్థానికంగా అవసరమైన భూ సేకరణ చేసిన తర్వాత, రాబోయే సంవత్సరం గోదావరి పుష్కరాలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి విడత క్రింద భద్రాచలం ఆలయానికి 351 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గోదావరి పుష్కరాల సమయానికి ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తుందని అన్నారు. తర్వాత రెండవ విడత నిధులు విడుదల చేసుకొని కృష్ణ పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. నేడు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులందరికీ శ్రీ రామచంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని, ప్రజా ప్రభుత్వానికి శ్రీరామచంద్రమూర్తి శక్తిని కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ ప్రెస్ మీట్ లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

# శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో స్తంభించిన ట్రాఫిక్

**టీ.మీడియా,మార్చి27,భద్రాచలం:**



భద్రాచలం పట్టణంలో శుక్రవారం జరిగిన సీతారామ కళ్యాణం తిలకించేందుకు భక్తులు వివిధ వాహనాల ద్వారా భద్రాచలం చేరుకొని కళ్యాణ వీక్షించారు. కల్యాణం అనంతరం తిరిగి వారి గమ్యస్థానాలకు వెళ్లడానికి బయలుదేరిన యాత్రికులు ట్రాఫిక్ ఇబ్బందులతో నరకయాతన అనుభవించారు. భద్రాచలంలోని ప్రధాన రహదారి ఆయన బ్రిడ్జి వద్దనుండి అంబేద్కర్ సెంటర్ వరకు వందలాది వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. కళ్యాణం పూర్తి అవ్వడంతో ఒకసారిగా భద్రాద్రి వచ్చిన వాహనాలన్నీ తిరిగి వారి వారి కమ్మే స్థానాలకు వెళ్ళటానికి బయలుదేరటం దీనికి తోడు వందలాదివి ఆర్టీసీ బస్సులు సైతం రోడ్డు ఎక్కటంతో ఈ పరిస్థితి దాపురించింది.అయితే ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ముందుగా అనేక సమావేశాలు పెట్టుకుని నిర్దిష్ట ప్రణాళికలు తయారు చేసుకున్న అవి ఏవి సత్ఫలితాలు ఇవ్వలేదు. కేవలం ఒకరోజు ట్రాఫిక్ నే క్రమబద్ధీకరించలేని పోలీస్ అధికారులు రాబోయే గోదావరి పుష్కరాలలో 10 రోజులు పాటు ఏ విధంగా క్రమబద్ధీకరిస్తారనేది ప్రజలలో సందేహంగా మారింది. ట్రాఫిక్ సిబ్బంది పూర్తి నిర్లక్ష్యం వల్ల ఈ పరిస్థితి నెలకొన్నది. దాంతో బ్రిడ్జి దాటడానికి రెండు మూడు గంటలు పైగా సమయం పట్టింది.



## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల

**టీ మీడియా,మార్చి27, ముదిగొండ**

మండలంలోని వెంకటాపురంలో శ్రీ కోదండ రామాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన గిడ్డంగుల సంస్థ చైర్మన్ శ్రీ రాయల నాగేశ్వరరావు గారు కళ్యాణ క్రతువు అనంతరం ఆలయ కమిటీ నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సుమారు 3000 మందికి అన్నదానం నిర్వహించారు. అనంతరం రాయల ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గుడిపూడి బుచ్చిరామయ్య, సర్పంచ్ కందుల బాలచ్చందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రావూరి ఫకీరయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గంట వెంకట్రావు, కిసాన్ సెల్ అధ్యక్షులు కందుల శంకరయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు గంట కృష్ణ, కట్ల సత్యనారాయణ, కట్ల కాంతారావు, బంక లక్ష్మయ్య, గంట శ్రీను, ఉప్పలి, చుంచు వీరబాబు, విసంపల్లి నరేష్, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొని భక్తులకు గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## కన్నుల పండగ రాములోరి కళ్యాణం

**టీ మీడియా,మార్చి27,సింగరేణి(కారేపల్లి) :**

కారేపల్లి మండల వ్యాప్తంగా రాములోరి కళ్యాణం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. గ్రామ గ్రామాన గల రామాలయాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవంను నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిపించారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చారణలు, బాజా బజంత్రీల నడుమ రాముడు సీతమ్మను మనువాడిన ఘట్టాన్ని గ్రామస్తులంతా కనులార తిలకించారు. శ్రీరామనవమిగా పిలువబడే ఈ పండుగ ప్రజల మధ్య ఐక్యతను చాటడమే కాకుండా, రాముని ఆదర్శాలను గుర్తుచేస్తూ ఆధ్యాత్మికతతో గ్రామాలన్నీ పులకించిపోయాయి. కారేపల్లి గ్రామంలో సినిమా హాల్ సెంటర్,బీసీ కాలనీలో ఘనంగా రాములవారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. స్వయంభు గా వెలిసిన మాణిక్యారం(గుడితండా) లోని సీతారామ ఆలయంలో సీతారాముల కళ్యాణం వైభవంగా జరిగింది. జాతరను తలపించేలా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తరలివచ్చారు. ఆలయ ప్రదేశంలో ప్రభలు, దుకాణాలతో సందడిగా మారింది.ఎర్రబోడు గ్రామంలో కులమతాలకు అతీతంగా గ్రామస్తులు సంఘటితంగా సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు.రొట్టమాకురేవు గ్రామంలో నిర్వహించిన దేవుడి పెళ్లిలో రేకులగూడెం సర్పంచ్ దంపతులు ఈసం మోతీరస్వామి- అన్నపూర్ణ, చీమలపాడు గ్రామంలో కేతినేని రంగారావు-నాగమణి దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణ తంతును జరిపించారు. రామాలయ ప్రాంగణాలలో గల చలువ పందిరిలలో భక్తులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. అనంతరం ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు.



# సీతారాముల కళ్యాణం కమనీయం

**టీ.మీడియా,మార్చి27,చింతూరు:**



సీతారాముల కళ్యాణం కనుల విందుగా కమనీయంగా అంగరంగ వైభవంగా శ్రీ కోదండ రామాలయం లో శుక్రవారం వైభవోపేతంగా జరిగింది. కళ్యాణ ప్రాంగణంలో సాంప్రదాయ బద్ధంగా చలువ తాటాకు పందిర్లు, భక్తులు సేద తీరేందుకు దాహార్తిని తీర్చేందుకు బెల్లం పానకం ఏర్పాటు చేశారు. భక్త భజన బృందం వారిచే సీతారాముల కల్యాణ పాటలను ఆలపించారు. సుందర మూర్తి రామయ్య సుకుమారి సీతమ్మ, లక్ష్మణుల విగ్రహాలను అద్భుతంగా అలంకరించి కళ్యాణ తంతును ఏర్పాటు చేశారు. స్థానిక ఆదివాసి గిరిజనుల సహకారంతో రామాలయం వద్ద కళ్యాణ ఏర్పాట్లను భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేయడమైనది. రాములోరి కళ్యాణానికి మండలంలోని అనేక గ్రామాల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించి ఆనందించారు. మండల కేంద్రంలో భక్తులకు దాహార్తిని తీర్చేందుకు పలు దుకాణదారులు బెల్లం పానకం కేంద్రాలను ఏర్పాటు చేశారు.కళ్యాణ వైభోగంలో భాగంగా భక్తులకు పులిహోర ప్రసాదాన్ని ఆలయ కమిటీ వారు అందజేశారు. శ్రీ సీతారాముల కళ్యాణం 12 గంటలకు అభిషిక్తా లగ్నమందు క్రతువు నిర్వహించి మంగళ ధారణ మరియు తలంబ్రాలు కార్యక్రమం జరిగింది. మేళ తాళాల మధ్య మంగళ వాయిద్యాలతో కనుల విందుగా కమనీయంగా సాగిన సీతారాముల కళ్యాణం భక్తులను పరవశింపజేసింది. పవిత్ర శబరి నది ప్రవహించే రామాయణ కథలో భాగమైన చింతూరు పరిసర ప్రాంతాలు ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి.



## చింతూరులో ఇంటిగ్రేటెడ్ వెహికల్ చెకింగ్

**టీ.మీడియా,మార్చి27,చింతూరు:**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోలీసు శాఖ, రవాణా శాఖ, అగ్నిమాపక శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ వెహికల్ చెకింగ్ నిర్వహించారు.. పోలీస్ ఉన్నతాధికారులైన డిజిపి హరీష్ గుప్తా ( ఐపీఎస్)గారు, పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ( ఐపీఎస్),ఎ ఎస్పి బొడ్డు హేమంత్, సిఐ గోపాల కృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై రమేష్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ చెల్లారావు ఆధ్వర్యంలో ప్రైవేటు బస్సులను తనిఖీ నిర్వహించారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా ప్రైవేటు బస్సుల్లో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడంతో అగ్ని ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. ఈ అగ్ని ప్రమాదంలో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు.ఈ నేపథ్యంలో చింతూరు ఎస్సై రమేష్ శుక్రవారం చింతూరు మీదుగా వచ్చే,వెళ్లే ప్రైవేట్ లగ్జరీ బస్సులను తనిఖీలు నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు బస్సుల్లో నివారణ కోసం వాడే పరికరాలను పరిశీలించారు. అలాగే బస్సులో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కిస్తే కేసులు పెడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా భద్రతా ప్రమాణాలు పాటించని ఆరు వాహనాలపై కేసులు నమోదు చేశారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తో పాటు పోలీసు సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కిరణ్ ముదల్కర్

**టీ.మీడియా,మార్చి27, భద్రాద్రి కొత్తగూడెం:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా కిరణ్ కుమార్ ముదిల్కర్ ఎన్నికయ్యారు. గురువారం రాత్రి 11 గంటల వరకు జరిగిన ఓట్లు లెక్కింపు లో అధ్యక్షుడిగా కిరణ్ కుమార్ ముదల్కర్ ఉపాధ్యక్షురాలు -1 గా షాజహాన్ పర్వీన్, ఉపాధ్యక్షుడు-2 గా కాటూరి సంజీవరావు, ప్రధాన కార్యదర్శిగా గడిపల్లి మహేశ్వర రావు, సంయుక్త కార్యదర్శిగా గడదాసు నాగరాజు, గ్రంథాలయ కార్యదర్శిగా దొడ్డ ప్రసాద్, కోశాధికారిగా జి.సంధ్యారాణి, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శిలు గా బానోతు దేవదాస్ , నకిరేకంటి ఉమ లు గెలుపొందారు. 328 ఓట్లకు గాను 309 ఓట్లు పోలయ్యాయి. మహిళా రిప్రజెంటేటివ్ గా మల్లెల ఉషారాణి ఏకగ్రీవము అయిన విషయం విధితమే.

## చింతపల్లిలో శ్రీరామనవమి వేడుకలు

**టి మీడియా, మార్చి27, ఖమ్మం రూరల్ :**





ఖమ్మం రూరల్ మండలం లోనీ చింతపల్లి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ర్టీ మండల ఉపాధ్యక్షుడు ముత్యం పెద్ద కృష్ణారావు సతీ సమేతంగా విచ్చేసి పీటల మీద కూర్చుని సీత రాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు .వారి తో పాటు మాజీ సర్పంచ్ ముత్యం చిన్న కృష్ణ రావు సతీ సమేతం గా మరియు గ్రామ సర్పంచ్ అరెంపుల మరియమ్మ ఉప సర్పంచ్ సోదగాని విజయలక్ష్మి పెద్దలు ముత్యం వెంకటేశ్వర్లు గారు చాపల జానయ్య , తోట చిన్నప్పయ్య గారు తోట జగన్ తోట శ్రీనివాసరావు , తోట సుధాకర్ ,గ్రామ ప్రజలు ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ముత్యం ఉపలరరావు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సీత రాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



## రెండు గ్రామాల మెయిన్ రోడ్‌కు సైడ్ కాలవను నిర్మించాలి

**టీ మీడియా,మార్చి 27 కామేపల్లి:**



కామేపల్లి మండల పరిధిలోని జాస్తిపల్లి గ్రామ పంచాయతీ ఎన్టీఆర్ విగ్రహం నుండి ముచ్చర్ల గ్రామ పంచాయతీ బస్టాండ్ సెంటర్ వరకు సైడ్ కాలువలు నిర్మించాలి అని సిపిఎం కాంగ్రెస్ పార్టీ ఆధ్వరంలో రెండు గ్రామాల ప్రజల నుండి సంతకాల సేకరణ నిర్వహించడం జరుగుతుందని బాదావత్ శ్రీను అన్నారు.సిపిఎం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి కృష్ణ కాంగ్రెస్ మండల నాయకులు వరికోళ్ల సైదులు మాట్లాడుతూ రెండు గ్రామం ఏర్పడ్డ కాడ నుండి ఈ రోడ్డును సైడ్ కాలువలు లేక ఈ రెండు గ్రామాలకు ఇది మెయిన్ రోడ్డు గా మారి హైస్కూల్ పోయే పిల్లలు మండల కేంద్రానికి పోవటానికి ఇదే ప్రధాన రహదారిగా ఉంది వర్షాకాలం వస్తే ఈ రహదారి మోకాల లోతున నీళ్లు చేరుతుంది ఈ రహదారుల మీద నీళ్లు తేరటం వల్ల ప్రజానీకానికి ఇబ్బంది కలుగుతుంది అందుకు శుక్రవారం ఉదయం రెండు గ్రామ పంచాయతీల ప్రజలను సమీకరించి సంతకాలు సేకరణ చేయడం జరిగింది వెంటనే రెండు గ్రామాల పంచాయతీ సర్పంచులు సెక్రెటరీ స్పందించి ఉన్నంత అధికారులతో మాట్లాడి ఈ సైట్ డ్రైనేజీ కాలువను నిర్మించాలని వారు తెలిపారు లేనియెడల దశలవారీగా ఉద్యమాలతో ప్రజలను సమీకరించి ముందుకు వెళ్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు బాదావత్ శ్రీను ఆమంచి అంజయ్య ఉప్పతల వెంకన్న మండల కమిటీ సభ్యులు రాయల సత్యనారాయణ, కానికరపు వీరస్వామి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఘనపరపు లక్ష్మీనారాయణ సిరిపురపు కోటయ్య సిపిఎం నాయకులు రాఘవ గోపి తదితరులు పాల్గొన్నారు.





## మునిగిపోతున్న వ్యక్తిని కాపాడిన డిడిఆర్ఎఫ్ బృందం

**టీ.మీడియా,మార్చి27, భద్రాచలం :**

శ్రీరామనవమి సందర్భంగా గోదావరి వద్ద స్నానానికి వెళ్లిన హైదరాబాద్ కి చెందిన ఉదయ్ అనే యువకుడు ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడటం జరిగింది.ఆ సమయంలో అక్కడే విధులలో ఉన్న డీడిఆర్ఎఫ్ సిబ్బంది,స్థానిక ఈతగాళ్లు వెంటనే స్పందించి బాదితుడిని రక్షించి ఆంబులెన్స్ లో హాస్పటల్ కి పంపడం జరిగింది.ఆపదలో ఉన్న వారిని సంరక్షించడానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పోలీస్ శాఖ తరపున ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడటంతో అక్కడే ఉన్న స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన బృంద సభ్యులైన ఆరెఎస్సై సుమంత్,కానిస్టేబుళ్ళు రమేష్,వినోద్ కుమార్,రాజేష్,ఫరీద్ బాబు,జమలయ్య,సాయి ఫణింద్ర,అనిల్ కుమార్ లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



## సీతారాముల కళ్యాణం కమనీయం

**టీ.మీడియా,మార్చి27,చింతూరు:**

సీతారాముల కళ్యాణం కనుల విందుగా కమనీయంగా అంగరంగ వైభవంగా శ్రీ కోదండ రామాలయం లో శుక్రవారం వైభవోపేతంగా జరిగింది. కళ్యాణ ప్రాంగణంలో సాంప్రదాయ బద్ధంగా చలువ తాటాకు పందిర్లు, భక్తులు సేద తీరేందుకు దాహార్తిని తీర్చేందుకు బెల్లం పానకం ఏర్పాటు చేశారు. భక్త భజన బృందం వారిచే సీతారాముల కల్యాణ పాటలను ఆలపించారు. సుందర మూర్తి రామయ్య సుకుమారి సీతమ్మ, లక్ష్మణుల విగ్రహాలను అద్భుతంగా అలంకరించి కళ్యాణ తంతును ఏర్పాటు చేశారు. స్థానిక ఆదివాసి గిరిజనుల సహకారంతో రామాలయం వద్ద కళ్యాణ ఏర్పాట్లను భక్తులకు సౌకర్యాలను ఏర్పాటు చేయడమైనది. రాములోరి కళ్యాణానికి మండలంలోని అనేక గ్రామాల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించి ఆనందించారు. మండల కేంద్రంలో భక్తులకు దాహార్తిని తీర్చేందుకు పలు దుకాణదారులు బెల్లం పానకం కేంద్రాలను ఏర్పాటు చేశారు.కళ్యాణ వైభోగంలో భాగంగా భక్తులకు పులిహోర ప్రసాదాన్ని ఆలయ కమిటీ వారు అందజేశారు. శ్రీ సీతారాముల కళ్యాణం 12 గంటలకు అభిషిక్తా లగ్నమందు క్రతువు నిర్వహించి మంగళ ధారణ మరియు తలంబ్రాలు కార్యక్రమం జరిగింది. మేళ తాళాల మధ్య మంగళ వాయిద్యాలతో కనుల విందుగా కమనీయంగా సాగిన సీతారాముల కళ్యాణం భక్తులను పరవశింపజేసింది. పవిత్ర శబరి నది ప్రవహించే రామాయణ కథలో భాగమైన చింతూరు పరిసర ప్రాంతాలు ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి.



## సీఈఆర్ క్లబ్‌లో తాగునీరు సౌకర్యాలు కల్పించాలి

**టీ.మీడియా,మార్చి27, మణుగూరు:**

పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియం ప్రాంగణంలో సింగరేణి కార్మికులతోపాటు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం, వినోదం, ఐక్యత పెంపుదల కోసం ఏర్పాటు చేసిన సి ఈ అర్ క్లబ్ కు మెరుగైన సౌకర్యాలు కల్పిం చాలని ఏరియా టీబీజీకేఎస్ అధ్యక్షులు నాగేల్లి వెంకట్ సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఏరియా ఎస్ఓటు జిఎంకు వినతి పత్రాన్ని అందించారు.అనంతరం మాట్లాడుతూ... గడిచిన ఆరు నెలల నుండి క్లబ్ ప్రాంగణంలో తాగునీటి సరఫరా లేకపోవడంతో క్లబ్ సేవలకు వచ్చే వారు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని క్లబ్ లో తాగునీటి కోసం ఫ్రిజ్ లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఉదయం సాయంత్రం వాకింగ్ కి వచ్చే సభ్యుల కోసం స్టేడియంలో మెరుగైన లైటింగ్ ను ఏర్పాటు చేసి,మౌళిక వసతు లను మెరుగుపరచాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు

# మెడికల్ బోర్డు ఆలస్యం సహించం..

- **నిరసనలకు పిలుపునిచ్చిన టిబిజీకేఎస్**

**టీ.మీడియా,మార్చి27, రుద్రంపూర్:**



సింగరేణిలో మెడికల్ బోర్డు ద్వారా చేపడుతున్న కారుణ్య నియామకాలను ఎత్తివేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజీకేఎస్) నాయకులు తీవ్ర విమర్శలు గుప్పించారు. గతంలో గోల్డెన్ హ్యాండ్‌షేక్ పేరుతో వేలాది మంది కార్మికులను తొలగించిన విధానాన్ని ఇప్పుడు కూడా కొనసాగిస్తున్నారని టిబిజీకేఎస్ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఆరోపించారు. కొత్తగూడెం టీబీజీకేఎస్ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజీకేఎస్) ఆధ్వర్యంలో సింగరేణిలో మెడికల్ బోర్డు నిర్వహణ నిలిపివేతపై అంశంపై సమావేశం నిర్వహించారు. కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ జాఫర్ హుస్సేన్ పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాపు కృష్ణ కాంగ్రెస్ తీరును విమర్శించారు. అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడక ముందు జరిగిన నియామకాల్లో అవకతవకలు జరిగాయనిని ఆరోపణలు చేయడం హాస్యాస్పదమని అన్నారు. గత రెండేళ్లుగా విజిలెన్స్, ఏసీబీ విచారణల పేరుతో కాలయాపన చేస్తూ.. అనారోగ్యంతో ఉన్న కార్మికులను మెడికల్ బోర్డుకు పిలవకుండా ఏకంగా బోర్డునే నిలిపివేయాలని ప్రభుత్వం, అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు.సింగరేణి వ్యాప్తంగా సుమారు 2000 మంది అనారోగ్యంతో బాధ పడుతున్న కార్మికులు, ముఖ్యంగా చివరి దశ సేవలో ఉన్నవారు గత సంవత్సరం నుంచి మెడికల్ బోర్డు కోసం ఎదురు చూస్తున్నారన కాపు కృష్ణ తెలిపారు. రెగ్యులర్ మెడికల్ బోర్డు లేకపోవడంతో అనేకమంది దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థలో జరుగుతున్న అవినీతి, అక్రమాలు, నిధుల దుర్వినియోగంపై కార్మికవర్గం అప్రమత్తంగా ఉండాలని, సంస్థను పరిరక్షించుకోవడానికి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కాపు కృష్ణ పిలుపునిచ్చారు. అలాగే సింగరేణి భవన్, ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమాలకు కార్మికులు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు.

## బూర్గంపహాడ్‌లో శ్రీ సీతారాముల కల్యాణం

**టీ.మీడియా,మార్చి27, బూర్గంపహాడ్ :**




బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు శుక్రవారం అంబరాన్నంటాయి. పారిశ్రామిక ప్రాంతమైన సారపాకతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామ నవమిని పురస్కరించుకుని పలు గ్రామాల్లోని ఆలయాల్లో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణాన్ని అర్చకులు, పూజారులు కన్నుల పండుగగా నిర్వహించారు. సారపాకలోని సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీ సత్యనారాయణస్వామి ఆలయంలో, శివాలయాలతో పాటు గాంధీనగర్ కనకదుర్గమ్మ ఆలయం, శ్రీరాంపురంలోని ఆంజనేయస్వామి, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, బూర్గంపహాడ్, సంజీవరెడ్డిపాలెం, మోరంపల్లిబంజర్ ఆలయాల్లో ఆలయకమిటీ నిర్వాహకులు శ్రీసీతారాముల కల్యాణాన్ని వేదమంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారురాములోరి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఉదయం నుంచే ఆలయాలకు చేరుకుని పూజలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్న సమయంలో స్వామివారి కల్యాణాన్ని తిలకించి పునీతులయ్యారు. కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు సారపాకకు చెందిన వ్యాపార సంస్థలు, కుల సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ, పానకం, పులిహోర, మంచినీరు ప్యాకెట్లను అందించారు. దీంతో మండలంలో శ్రీరామనవమి వేడుకలతో సందడి వాతావరణం నెలకొన్నది.

## రామనామంతో మారుమోగిన కీతవారిగూడెం

- **అందరివాడు అని నిరూపించిన గ్రామస్తులు**

**టీ.మీడియా,మార్చి27, గరిడేపల్లి:**



చైత్ర శుద్ధ నవమి సందర్భంగా మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలు శుక్రవారం భక్తి పరవశంలో ఘనంగా నిర్వహించారు.గ్రామమంతా జైశ్రీరామ్ అంటూ రామనామ స్మరణతో మారుమోగింది. గ్రామంలో జరిగిన ఊరేగింపులో కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి,గరిడేపల్లి ఎస్ఐ చలిగంటి నరేష్ పల్లకి మూసి తన భక్తిని చాటుకున్నారు. ప్రతి కూడలిలో ప్రత్యేక పూజలు,భజనలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందించారు.అయితే గతంలో నిర్మించిన రాముల వారి ఆలయం వివాదం కారణంగా ఒకే వేదికపై జరిగే కళ్యాణం ఈసారి వర్గాలుగా విడిపోయి నాలుగు చోట్ల నిర్వహించడం గ్రామంలో చర్చనీయాంశమైంది. రాముడు అందరివాడు అనే భావంతో నిర్వహించినా ఐక్యతకు భంగం కలిగిందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.ఇకనైనా గ్రామ పెద్దలు వివాదాలకు తెరదించి భవిష్యత్తులో ఐక్యతతో పండుగలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వాడవాడలా శ్రీరామ నవమి వేడుకలు

- **ప్రత్యేక పూజలు నిర్వహించిన గుండాల కృష్ణ**

**టీ మీడియా, మార్చి 27, ఖమ్మం :**



శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం ఖమ్మంనగరంలో వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక మండపాలను ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు.దీనిలో భాగంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ గుంటు మల్లన్న స్వామి గుడి వద్ద ఏర్పాటు చేసిన మండపంతోపాటు నగరం లోని పలు మండపాలను సందర్శించి స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకులు అందజేసిన ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ స్వామివారు తన చల్లని చూపులు ప్రజలందరి పై ప్రసరింప జేయాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు చిరుమామిళ్ళ రవికుమార్ పాల్గొన్నారు.